**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:44 | volume::1, Issue:44 | బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి

# మద్దతు ఇవ్వండి

- తెలంగాణలో సుమారు 90 శాతంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉన్నారు...
- మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాము...
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి...

తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్నకృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు.



ముఖ్యమంత్రి ఢిల్లీ నార్త్ బ్లాక్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని నిర్మలా సీతారామన్‌ని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కోరారు. గత ప్రభుత్వంలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి గారు చేసిన విజ్ఞప్తులపై నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి తో పాటు కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి , పోరిక బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.

## పునః మూల్యాంకనం చేయండి..

### లేదంటే మెయిన్స్ మళ్లీ నిర్వహించండి



గ్రూప్-1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనరల్ ర్యాకింగ్స్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. తాము విధించిన నిబంధనల మేరకు మళ్లీ మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని స్పష్టం చేశారు. 8 నెలల్లోగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టును హైకోర్టు రద్దు చేసింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మోడరేషన్ విధానంలో పునః మూల్యాంకనం చేయాలని గౌరవ కోర్టు నిర్దేశించింది. ఈ సందర్భంగా సంజయ్ సింగ్ వర్సెస్ యూపీఎస్సీ కేసు తీర్పును జడ్జి ప్రస్తావించారు. ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయాలని టీజీపీఎస్సీకి హైకోర్టు సూచించింది. గ్రూప్-1 మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేయగా, తాజాగా గ్రూప్-1 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు నిర్ణయం వెలువరించారు. టీజీపీఎస్సీకి రెండు ఆప్షన్లు హైకోర్టు సూచించింది. మెయిన్స్ అభ్యర్థుల పేపర్లు పునః మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని ఆదేశించింది. ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

మిగితా 7లో...

## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారులకు షాక్..



-కొత్త రూల్స్ పెట్టిన అమెరికా...

సుంకాల వివాదం కారణంగా భారత్ అమెరికాల మధ్య సంబంధాలు క్షీణించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేసింది. భారతీయులతో సహా నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాకు దరఖాస్తు చేసుకునే వారు ఇప్పుడు ఇంటర్వ్యూ కోసం వారి దేశంలో లేదా చట్టబద్ధమైన నివాస స్థలంలో అపాయింట్‌మెంట్ తీసుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. ఈ మేరకు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఇది వెంటనే అమల్లోకి రానున్నట్టు పేర్కొంది. దీంతో వీసా దరఖాస్తుదారులు తమ దేశం లేదా యూఎస్ ఎంబసీలో వీసా ఇంటర్వ్యూకు అపాయింట్ మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది.

మిగితా 7లో...

## దేశ 17వ ఉపరాష్ట్రపతిగా

# సిపి రాధాకృష్ణన్



- 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపు...

ఉపరాష్ట్రపతి పదవికి జరిగిన ఎన్నికల్లో సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయన దేశ 17వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఎన్నికల్లో ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మరోవైపు, బి సుర్దాసన్ రెడ్డి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఆయనకు 300 ఓట్లు మాత్రమే పోల్ అయ్యాయి. ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావల్సిన ఓట్లు 377. పోలైన వాటిలో 15 ఓట్లు చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. ఉప రాష్ట్రపతి పదవికి జరిగి ఎన్నికల్లో అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ విజయం సాధించారు. ఆయనకు 452 ఓట్లు వచ్చాయి. మొత్తం 781 మంది ఎంపీలలో 14 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొత్తం 767 ఓట్లు పోల్ అయ్యాయి సి.పి. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. దీంతో ఉప రాష్ట్రపతి ఎన్నికలో సి.పి. రాధాకృష్ణన్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారి, రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ %జూ% రాధాకృష్ణన్ ప్రతిపక్ష పార్టీ ఇండియా బ్లాక్ అభ్యర్థి, మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సుదర్శన్ రెడ్డిపై ఆధిక్యత సంపాదించారు. పార్లమెంట్ హౌస్‌లో ఉదయం 10 గంటలకు ఓటింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఓట్ల లెక్కింపు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైంది.

## ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో


# మరో సంచలనం



హైదరాబాద్ : ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఫార్ములా ఈ- కారు రేస్ కేసులో మాజీమంత్రి కేటీఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఇతర అధికారులు బీఎల్ఎన్ రెడ్డి, కిషన్‌రావు, ఎఫ్ఈవోలను ప్రాసిక్యూట్ చేసేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, గవర్నర్ అనుమతి అనంతరం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ కొనసాగుతోంది.కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కూడా అనుమతి రాగానే వారిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నారు ఏసీబీ అధికారులు. కాగా, ఇప్పటికే కేటీఆర్‌ను నాలుగు సార్లు అరవింద్ కుమార్‌ను ఐదుసార్లు విచారించారు ఏసీబీ అధికారులు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో భారీగా అవినీతి జరిగినట్లు తేల్చారు. ఈ కేసులో క్విడ్‌ప్రోకో జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. తొమ్మిది నెలల పాటు పకడ్బందీగా ఏసీబీ అధికారులు విచారణ జరిపారు. కేబినెట్ అనుమతి లేకుండానే ఎఫ్ఈవో కంపెనీకి నిధులు మళ్లించినట్లు ఆరోపణలు రావడంతో 19 డిసెంబర్ 2024న ఫార్ములా ఈ-కారు రేసు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రూ.54.88 కోట్లకుపైగా నిధులు దారి మళ్లించారని ఆరోపణలు వచ్చాయి. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో క్విడ్‌ప్రోకో జరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు ఏసీబీ అధికారులు.

## నార్సింగి మునిసిపాలిటీలో ఏసీబీ ఆకస్మిక దాడులు

- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ అధికారిణి...
- ప్లాట్ ఎల్ఆర్ఎస్ క్లియరెన్స్ కోసం 10 లక్షలు డిమాండ్...
- తొలి విడతగా 4 లక్షలు తీసుకుంటుండగా పట్టివేత...
- అధికారిణి మణిహారికను అదుపులోకి తీసుకున్న అధికారులు...



లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) ఫైలును క్లియర్ చేయడానికి ఒక వ్యక్తి నుంచి లక్షల్లో లంచం డిమాండ్ చేసిన మహిళా అధికారిణి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మునిసిపల్ కార్యాలయంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మంచిరేవుల గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి తన ప్లాట్‌కు సంబంధించిన ఎల్ఆర్ఎస్ అనుమతి కోసం నార్సింగి మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఫైల్‌ను పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక, దానిని క్లియర్ చేయాలంటే రూ.10 లక్షలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తంలో లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు వినోద్, నేరుగా ఏసీబీని ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, పక్కా ప్రణాళికతో వల పన్నారు. వినోద్ రూ.4 లక్షల నగదును మణిహారికకు ఆమె కార్యాలయంలోనే అందజేస్తున్న సమయంలో అక్కడే మాటువేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నగదును స్వాధీనం చేసుకుని, మణిహారికను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో సోదాలు కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గతంలో జారీ చేసిన అనుమతులకు సంబంధించిన ఫైళ్లను అధికారులు తనిఖీ చేస్తున్నారు.

## రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునేవాడు

- ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు...
- రూ. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా..?
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు...




హైదరాబాద్ : దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి బతికుంటే రేవంత్ రెడ్డి అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునే వాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు.

మిగితా 7లో...

# అద్భుతాన్ని సృష్టించిన మల్యాల యువకుడు



**మల్యాల, సెప్టెంబర్ 9(మన వార్త ప్రతినిధి)** మల్యాలకు చెందిన వంగ రవిచంద్ర ఓ వినాయకుడిని తయారుచేసి అద్భుతాన్ని సృష్టించాడు. తాను తయారుచేసిన వినాయక ప్రతిమను చీకటి గదిలో ఉంచి కింద దీపం వెలిగించడంతో, ఆ దీపపు కాంతులు గణనాథుని ప్రతిమను తాకి వెనకాల తన తండ్రి పరమశివుని ఆకృతిని పోలిన ఛాయాచిత్రం ప్రత్యక్షమవుతుంది. శివయ్యను ఛాయాచిత్రంలో తీసుకొచ్చే విధంగా వినాయకున్ని రూపొందించడం చాలా కష్టతరమైందని, దీనికి చాలా రోజులు పట్టిందన్నారు. ఇంత గొప్ప అద్భుతాన్ని సృష్టించిన రవిచంద్రను స్థానికులు పలువురు అభినందించారు.

# గాలిపల్లిలో ఉచిత వైద్య శిబిరం...



**-76 మందికి పరీక్షలు,ఉచిత మందుల పంపిణీ...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):** సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా,వరద ప్రభావిత ప్రాంతమైన ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు గాలిపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 76 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.వీరిలో ఐదుగురికి జ్వరం లక్షణాలు ఉ ఒడటంతో ఆర్‌డీటీ మలేరియా టెస్టులు చేయగా,మిగతావారికి బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అలాగే నీరు నిల్వ లేకుండా ప్రతి ఇంట్లో డ్రై డే పాటించాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాలిపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్,ఏఎన్ఎం కవిత,ఆశా వర్కర్లు భారతి,లక్ష్మి,సరితతో పాటు వైద్య సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగింట వెలుగు చుక్క కాళోజి...



**జహీరాబాద్, సెప్టెంబర్ 9 (మన వార్త):** తెలుగింట వెలుగు చుక్క కవి కాళోజీ నారాయణ రావు అని జాగో తెలంగాణ వ్యవస్థాపకులు మాజీ కౌన్సిలర్ రాములు నేత అన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతిని జరిపారు. ఈ సందర్భంగా రాములు నేత మాట్లాడుతూ నినాదం ఎవరిదైనా కావచ్చు దాని వెనకాల ప్రయోజనం ఉన్నదో లేదో చూసి నినదించాలని సమాజానికి తెలిపిన ఆధునిక కవి కాళోజి నారాయణ రావు అని అన్నారు. కాళోజీ గొప్ప ఆధునిక కవి, స్వాతంత్ర సమర యోధుడని అన్నారు. వారి కవిత్వాలు ప్రజలను చైతన్యం చేసేలా, జ్ఞానోదయం అయ్యేలా ఉండేవి అన్నారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదడు లను కదిలిస్తుందని, మోసం చేసిన ప్రాంతీయేతరులను పొలిమేరల దాకా తరిమేద్దాం అన్నారు. చిన్న చిన్న కవిత్వాల ద్వారా సమాజాన్ని చైతన్యం చేసిన ఘనత కాళోజీ దన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ రావు దేశ్ ముఖ్, శ్రీకాంత్ రెడ్డి, బండి మోహన్ రాకేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కాళోజీ జయంతి వేడుకలు



**-ప్రజాకవి ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకం ప్రిన్సిపాల్ దేవరాజం..**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ తొలిపొద్దుగా పేరుపొందిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని మంగళవారం ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడని.అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి.అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు,అని సగర్వంగా ప్రకటించిన కవి.ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకం అని విద్యార్థులకు సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నయీమొద్దిన్,శ్రీనివాస్,లక్ష్మణ్,మమత,రాజశేఖర్,రమేష్ పాల్గొని కాళోజీ వారి జీవిత విశేషాలు,తెలంగాణ భాషకు ఆయన చేసిన కృషిని వివరించారు.విద్యార్థులు కవితలు,పాటలు,వ్యాసాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ప్రభాకర్ పటేల్ కొండంత అండ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** ప్రజా సేవకుడుగా గంద్రపల్లి గ్రామ ప్రజలకు శ్రీరామరక్షగా గంద్రపల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్ నిలుస్తున్నాడు.జమ్మికుంట మండలం లోని గంద్రపల్లి గ్రామంలోని నిరుపేదలకు అండగా నిలుస్తూ గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ తన వంతు సహకారం అందిస్తు మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. స్వగ్రామంలో బొల్లేని రాజేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తనవంతుగా పేదకుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు పుల్లయ్య లింగారావు లకు రూ 2000 నగదు బాధిత కుటుంబానికి చెందిన చిన్న కుమారుడు బొల్లేని శ్రీనివాస్ మరియు మనవడు వెంకటేష్ కు అందించారు. భవిష్యత్తులో కుటుంబాన్ని అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇవ్వడంతోపాటు,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. దాతలు కూడా వారి సహకారాన్ని అందించాలని కోరారు. తన వంతు సేవలందిస్తున్న గాదె ప్రభాకర్ పటేల్ ను గ్రామ ప్రజలు అభినందిస్తూ ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# గాలిపల్లిలో అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**-విద్యార్థులే భావి భారతానికి బలమని సూచన...**

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 09 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ జి.నగేష్ మంగళవారం ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల రిజిస్టర్లు,వంటగది,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.భోజన నిర్వహకులతో మాట్లాడి అమలు చేస్తున్న విధానాలను అభినందించారు.సమాజ భాగస్వామ్యంతో నిర్మించిన అదనపు తరగతి గదులు,ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటైన మౌలిక వసతులను కూడా పరిశీలించారు.తదుపరి పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులే భావి భారత నిర్మాణానికి పునాది.రాబోయే పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించడానికి రెట్టింపు కృషి చేయాలి.ఉపాధ్యాయుల సాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రేమల,సీనియర్ ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,రమణారెడ్డి,మధుసూదన్ రావు,లత,సునీత,సరిత,ఫయాజ్ మహమ్మద్,సుజాత దేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**తంగళ్ళపల్లి , సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి )** ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా శక్తి కింద తంగళ్ళపల్లి మండలం కేంద్రంలో తేజశ్రీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు %ఽ% విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివి: కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 9, ( మన వార్త ప్రతినిధి )** ప్రజా కవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి వేడుకల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్‌హా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కాళోజీ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్ డీవైఎస్ఓ రామ్ దాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి లత కలెక్టరేట్ ఏవో రామిరెడ్డి, అన్సర్ ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయం



**-తెలంగాణ భాషా పరిరక్షణకు,ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడు కాళోజీ...**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి )** తెలుగు సాహిత్యానికి ప్రజాకవి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయం అని ఎస్పీ తెలిపారు.కాళోజీ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే నివాళులర్పించరు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని,తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు.భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింపబడిన ప్రజాకవి కాళోజీ స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, సి.ఐ మధుకర్, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపిఎస్...**

**సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి)** ఈనెల 13వ తేదీ (13-09-2025) న జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ ఉ న్నందున రాజీ పడ్డదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన నిర్వాహణ కేసులు,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో,డ్రంక్ అండ్ డ్రైవ్,పెట్టి కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ సూచించారు.రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని,జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోలీస్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

# కలెక్టరేట్ లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు...

**-పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా అధికారులు...**

**-కాళోజీ సేవలు మరువలేనివి..జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రజాకవి , పద్మ వి భూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజు జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ , షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్ , డి సెక్షన్స్ సూపరింటెంట్ బ్రహ్మయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు , కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం రాజీనామా చేయాలి



**-ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ....**

**హనుమకొండ సెప్టెంబర్ 09(మామవార్త ప్రతినిధి):**ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం బీమారం ప్రాంతం లో పెండింగ్ లో ఉన్న ఫీజు రియామ్బెర్స్మెంటే స్కాలర్షిప్స్ నీ విడుదల చేయాలనీ ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఓట్లతో మరియు విద్యార్థుల తల్లిదండ్రులఓట్లతో గెలిచి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రములో అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకుండ విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్ రెడ్డి చెలగాటం ఆడటం చాలా బాధాకరం అని మంద నరేష్ అన్నారు ప్రతి పక్షంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యార్థుల ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తా విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేస్తా అని హామీ ఇవ్వడంతో విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీనీ తెలంగాణ రాష్ట్రములో అధికారంలోకి తీసుకొచ్చారని మంద నరేష్ అన్నారు తెలంగాణా రాష్ట్రానికి సీఎంగా రేవంత్ రెడ్డి అయ్యాక పూర్తిగా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని కనీసం విద్యాశాఖ కి మంత్రినీ నియమించకపోవడం సిగ్గుచేటని మంద నరేష్ అన్నారు విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకొని పై చదువులకు వెళ్లాలంటే విద్యార్థులకు ఫీజురియాంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రైవేట్ విద్యాసంస్థలలో చదువుకున్న విద్యార్థులకు ప్రైవేట్ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సిన పరిస్థితులు వచ్చాయని మంద నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు చిన్నచూపనీ అన్నారు ప్రభుత్వ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన భోజనం విద్యను అందించడంలో విఫలం అయ్యిందని నరేష్ అన్నారు జిల్లాలో స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ మంద నరేష్ అన్నారు తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయకపోతే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామని సీఎం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని మంద నరేష్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్,ఉదయ్,ప్రసాద్,శ్రీకాంత్, మధు,అశోక్,ఈశ్వర్ గోవింద్ రాజు నందు శ్రీనివాస్ దేగ ప్రశాంత్ జీవన్ శ్రావణి నవ్య అఖిల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కళా ఉత్సవ పోటీలు ఘనంగా నిర్వహించారు



**హసన్ పర్తి సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలోని పి.ఎం.శ్రీ జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో,హసన్పర్తి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి కళా ఉత్సవ్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.మొత్తం 12 అంశాలలో జరిగిన ఈ పోటీలలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకుని, కళా రంగంపై వారి ఆసక్తిని స్పష్టంగా చూపించాయి.ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఏ.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కళల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి.కళలు విద్యార్థుల ఒత్తిడిని దూరం చేస్తాయి.ఉపాధ్యాయులు విద్యార్థుల ఆసక్తిని గుర్తించి,వారు ఎంచుకున్న రంగంలో ప్రోత్సహించాలి అని సూచించారు.విజేతలలుగా మ్యూజిక్ సోలో కె.రమ్యశ్రీ టీజీఆర్ఎస్,ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్.మెలోడీ.బి.జాన్ వెస్లీ పి.ఎం.శ్రీ జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల శాస్త్రీయ నృత్యం ఏ.హర్షిత టీజీఆర్ఎస్,జానపద నృత్యం కె.సహస్ర టీం టీజీఆర్ఎస్,థియేటర్ ఆర్ట్స్ జె. సాయి ప్రియ టీం కేజీబీవీ,విజువల్ ఆర్ట్స్ 2డి ఎం.మహశ్రీ కేజీబీవీ,విజువల్ ఆర్ట్స్ 3డి కె.రాహుల్ చంద్ జెడ్పిహెచ్ఎస్,సాంప్రదాయక కథ వచనం.హెచ్.బిందు కేజీబీవీ హసన్పర్తి వీరు అందరూ ఈ నెల 12వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలకు హాజరు కానున్నారు.సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థులను సిద్ధం చేయాలని మండల విద్యాధికారి సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు భారతి,శ్రీదేవి, శ్రీధర స్వామి,నితిన్,శ్రీధర్, లీలావతి,చైతన్య,సిఆర్పిలు రాజకుమార్,రజని కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్



**హనుమకొండ సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):**విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు,విద్యార్థుల సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఐదు,ఆరు,ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు.ఈ నెలలో నిర్వహించనున్న మిడ్టెన్ టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది,మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు.డార్మెట్రీని కూడా పరిశీలించారు.వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.హాస్టల్లో సదుపాయాలు బాగా ఉండాలని సూచించారు.తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి,హనుమకొండ ఎంఈవో నెహ్రూ,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా గంగం అనిల్ ఎన్నిక



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 09 (మన వార్తా ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని ట్రాక్టర్ యూనియన్ సంఘం తరపున మంగళవారం రోజున నిర్వహించిన సమావేశంలో ట్రాక్టర్ యజమానులు గంగం అనిల్‌ను ఏకగ్రీవంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ,మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే సభ్యులందరికీ సదా అందుబాటులో ఉండి సరైన తోడుగా నిలుస్తాను అని హామీ ఇచ్చారు.

## బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి




**-మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్...**

**హనుమకొండ సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):**బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజా కవి కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర,ఆయన తెలుగు ప్రాముఖ్యతను వివరించిన తీరు అమోఘమని,ఆయన తెలుగు భాషకు ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు.ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.తెలంగాణ ఉద్యమం,తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచారని కొనియాడారు.తుది శ్వాస వరకు కూడా సమాజ శ్రేయస్సు కోసం తెలంగాణ స్వరాష్ట్ర%శ్రీ% కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు.కాళోజీ నారాయణరావు పేరిట విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాళోజీ విజ్ఞాన కేంద్రం నిర్మిస్తామంటే 300 గజాల స్థలం కూడా ఇవ్వలేదని,తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో పెద్ద ఎత్తున కాళోజీ కాళా క్షేత్రం నిర్మించామని అన్నారు.తెలంగాణ ఏర్పాటు సహా ప్రజల బాధలను కాళోజీ నా గొడవ పుస్తకం కవితల రూపంలో తెలిపారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి,పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడుతల సారంగపాణి,మేకల బాబు రావు, తండమళ్ళ వేణు,హసన్ పర్తి మండల అధ్యక్షులు బండి రజినీ కుమార్,డివిజన్ అధ్యక్షులు కోటేశ్వర్ రావు,పున్నం చందర్,నార్లగిరి రమేష్,దూలం వెంకన్న, రఘు, శ్రీధర్, మూటిక రాజు,రాజ్ కుమార్, రామ్మూర్తి,విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్,ఆర్ కే నరేంద్ర, సృజన్,సందీప్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాళోజీ నారాయణ జయంతి వేడుకలు




**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితం కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, ఆయన 2002 నవంబర్ 13 న పరమపదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించాలన్నారు. ఆయన మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్నో రచనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు...



**చేగుంట సెప్టెంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి )**

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం చిట్టోజీపల్లి గ్రామంలో చోటుచేసుకుంది, గ్రామానికి చెందిన తలారి గోవర్ధన్(35)తన వ్యవసాయ పొలం వద్ద ట్రాన్స్ఫార్మర్ కు సంబంధించిన ఫ్యూజ్ వైర్ సరి చేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు, మృతుడికి భార్య స్వప్న తో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు, గోవర్ధన్ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు, మృతుడి భార్య స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు,.

## విద్య మన జీవితాన్ని మార్చే శక్తి...




**-అంతర్జాతీయ సాక్షరతా దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించిన ఎస్ఎం సహగల్ ఫౌండేషన్...**

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి )**

చిన్న శంకరంపేట మండలం శంకరది కొండాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ శాశ్వత దినోత్సవం సందర్భంగా ఎస్ ఎం సెహగల్ ఫౌండేషన్, హెచ్డిఎఫ్సి పరివర్తన్ ల సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, విద్య యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సూచించారు, చదువు లేకపోతే మనిషి ఎదుర్కొనే సమస్యలు, చదువుతో కలిగే అవకాశాలు, సాక్షరత సమాజ అభివృద్ధికి ఎంత అవసరమో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఆయన తెలియజేశారు, విద్య మన జీవితాన్ని మార్చే శక్తి అని సాక్షరత ప్రతి కుటుంబం మరియు సమాజ అభివృద్ధి పునాది అని గుర్తు చేశారు, పిల్లలు చదువుపై ఆసక్తి పెంపొందించుకోవడమే కాకుండా సరదాగా ఆటల ద్వారా కూడా కొత్త విషయాలు నేర్చుకోవాలి అన్నారు, విద్యార్థులను ఉత్సాహపరుస్తూ చదువులో ముందంజలో ఉండాలని విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామానికి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం, ఎస్ఎమ్ సెహగల్ ఫౌండేషన్ సభ్యులు నవీన్, విక్రాంత్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థిని చదువుకు ప్రభుత్వం ఆర్థిక భరోసా లక్ష రూపాయల చెక్కును అందజేసిన జిల్లా కలెక్టర్



**-ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని తల్లిదండ్రులు...**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -09 ( మన వార్త ప్రతినిధి )**

పేద విద్యార్థిని చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది, చదువు మధ్యలో ఆగిపోకుండా కళాశాలలో చెల్లించాల్సిన ఫీజు కోసం ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు ఆశ్రిత హైదరాబాద్ లోని ఒక ప్రైవేటు కళాశాలలో బీటెక్ మూడవ తరగతి చదువుతుంది. కళాశాలలో ఫీజు చెల్లించేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేదని, ఆర్థిక సహాయం చేయాలని హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించింది. స్పందించిన ప్రభుత్వం తగిన సహాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆశ్రిత తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఉన్నత విద్య అభ్యసించి, లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు చదువుకు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వం, సహకరించిన జిల్లా కలెక్టర్ కు ఆశ్రిత తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.


## టీజేఎంయూ పాల్వంచ మండల అధ్యక్షుడిగా తోట యాదగిరి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ పాల్వంచ మండల అధ్యక్షుడిగా తోట యాదగిరినియమితులయ్యారు. ఈ నియామకాన్ని టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ ప్రకటించారు. ఈరోజు నుండే ఆమె నియామకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తోట యాదగిరి మాట్లాడుతూ "నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన టీజేఎంయూ రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. సంఘ బలోపేతం కోసం నా శక్తివంచనలేకుండా కృషి చేస్తాను. అని తెలిపారు. అలాగే టీజేఎంయూ జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. యాదగిరినాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడండి

**-అట్టి భూమిని నిరుపేదలకు అందివ్వండి అఖిలపక్షం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం...**




**నార్సింగ్ సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి )** నార్సింగి మండల పరిధిలోని శేరిపల్లి గ్రామానికి చెందిన ఎనిమిది మంది తమకు ప్రభుత్వ భూమి కేటాయించాలని అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి కు వినతి పత్రాన్ని అందజేశారు. తాము నిరుపేదల మని తమకు బ్రతుకు దెరువు కోసం కనీసం గుంట భూమి కూడా లేదని, తమ గ్రామ శివారులో ఉన్న సర్వే నంబరు 88 (గాడిది గుట్ట) లో గల ప్రభుత్వ భూమి లో తమకు కొంత భూమి కేటాయిస్తే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించు కుంటామని, తమను ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని స్థానిక తహశీల్దార్ కు విన్నవించుకున్నారు. అనంతరం అర్జీదారులు, నాయకులు మాట్లాడుతూ సర్వే నం 88 లో గల భూమి అన్యాక్రాంతం అవుతుందని, నాయకులు ఆర్థికంగా ఉన్న వారి కబ్జాలోకి పోతుందని అన్నారు. డబ్బులు ఉన్న పెద్ద మనుషుల అధీనంలోకి ప్రభుత్వ భూమి వెళ్లకుండా, పూట గడవడమే కష్టంగా ఉన్న నిరు పేదలకు భూమి కేటాయిస్తే వారు ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతారని అన్నారు. పేదల బాగు కోసం రాజకీయాలను పక్కన పెట్టి, అఖిలపక్షం ఆధ్వర్యంలోతహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళతానని, వారి ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణ జరుగుతుందని తహసిల్దార్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగర్ల గోవర్ధన్, గోండా స్వామి యాదవ్, శ్రీరామ్ భరత్, లక్ష్మీ నరసింహులు, నాగరాజు, చిన్న కృష్ణా గౌడ్, కందరి శ్రీనివాస్, శంకర్, మ్యాకల శ్రీనివాస్, ఇంద్ల శ్రీనివాస్, గణేష్, అనిల్, మోహన్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి



**నిజాంపేట సెప్టెంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో దొంతినేని రేణుక వ్యవసాయ పొలంలో పది ఎకరాల వరి పంటకు డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారి చేశారు, నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి మాట్లాడుతూ నానో యూరియా వాడడం వల్ల వరి పంటకు మంచి ఫలితాలను ఇస్తుందని రైతుకు శ్రమ తగ్గుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు రావడం జరుగుతుందని, నానో యూరియా పిచికారి చేస్తే మొక్కకు కావలసినంత ఎరువు అందుతుందని దీంతో మంచి దిగుబడి వస్తుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత ,మౌనిక, పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెడతారు...



**-ఆశావహుల ఎదురుచూపులు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో నని స్థానిక ఎన్నికల కోసం ఆశావహులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో రాజకీయాల్లో క్రియా శీలకంగా పాల్గొంటున్న అనేక మందికి ఎన్నికల వాయిదా నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. భువనగిరి మండలంలో చాలా మంది అభ్యర్థులు ఇప్పటికే గ్రామాల్లో పర్యటనలు , సామాజిక కార్యక్రమాలు ప్రారంభించారు. వేడుకలో పాల్గొనడం , వినాయక చవితి వేడుకల్లో విరాళాలు చేస్తూ అందర్నీ ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. తీరా వినాయక చవితి నిమజ్జనం సైతం పూర్తి కావడంతో ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియక వారిలో కొంత అయోమయం నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటికి జరుగుతాయనే దానిపై నెలకొన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఈ అనిశ్చితి గ్రామ పంచాయతీల పాలనపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎన్నికల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆశావహుల్లో నిరాశ పెరుగు తుండగా , మరో వైపు ఎన్నికలు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పాలనా బాధ్యతలన్నీ పంచాయతీ కార్యదర్శులపై పడుతున్నాయి. నిధుల విడుదల , పనుల మంజూరు , ఇతర పరిపాలన సంబంధిత నిర్ణయాలు తీసుకోవడంలో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇది వారిపై మానసిక ఒత్తిడిని పెంచుతోంది. సర్పంచ్ , వార్డు సభ్యులు లేక పోవడంతో గ్రామస్థుల నుంచి వచ్చే అన్ని సమస్యలకు మాకే జవాబు చెప్పాల్సి వస్తోంది. ఎన్నికలు జరిగితే పాలనాపరంగా మాకు కొంత ఉపశమనం లభిస్తుందని అని ఓ పంచాయతీ కార్యదర్శి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టేనా...ప్రస్తుత సమాచారం ప్రకారం , స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. ఎన్నికలు వాయిదా పడటానికి న్యాయపరమైన అంశాలు , ఆర్థిక సమస్యలు , ఇతర పరిపాలనా పరమైన సవాళ్లు కారణాలని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందిగ్ధత వల్ల గ్రామ స్థాయి పాలనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తల భారం తగ్గుతుందనే ఆలోచనలో కార్యదర్శులు. ఎన్నికలు పెడితే తమ తల భారం తగ్గుతుందనే ఆలోచనలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఎన్నికైన ప్రజాప్రతి నిధులు ఉంటే , ప్రజల నుంచి వచ్చే సమస్యలు , ఫిర్యాదులు , అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో వారికి సహాయం లభిస్తుంది. ప్రస్తుతం ఆ భారం మొత్తం తమపైనే పడుతోందని వారు భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చేది ఎప్పుడు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే , ప్రభుత్వం త్వరలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుని , ఎన్నికల తేదీలను ప్రకటించాలని ప్రజలు , వివిధ వర్గాల నుంచి డిమాండ్లు పెరుగుతున్నాయి. స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే , ఎన్నికలు సకాలంలో జరగడం అత్యంత ఆవశ్యకం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన చేసిన నాయకులు, అధికారులు...



**నిజాంపేట సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మంగళవారం స్థల పరిశీలన చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 1.20 గుంటల స్థలాన్ని కేటాయించి హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులకు అప్పగించడం జరిగింది. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందని త్వరలో టెండర్లను పూర్తిచేసుకుని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ధర్మారం డాక్టర్ హరిప్రియ,సాయి కృష్ణ,సర్వేయర్ ప్రశాంత్, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్, కొమురయ్య, తదితరులు ఉన్నారు

## తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు





**గంభీరావుపేట సెప్టెంబర్ 9 మన వార్తా ప్రతినిధి..** ప్రముఖ కవి, తెలంగాణ భాషావేత్త కాలోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేటలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా 35 మంది బాలకవులను సన్మానించడం జరిగింది. తెలంగాణ యాస, భాష ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిందని మన తెలుగువారిని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మన తెలంగాణ యాస గుర్తు చేస్తుందని, తెలంగాణ ప్రాంత వాసులుగా మనం గర్వించదపడే విషయమని ఈ సందర్భంగా తెలుగు భాష ఉపాధ్యాయులు ఎమ్. నరేందర్ కె.రాజయ్య గారలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలోసైమా అకాడమీ క్రీడాకారుల ప్రతిభ




**గంభీరావుపేట సెప్టెంబర్ 9 మన వార్త ప్రతినిధి..** ఆదివారం స్థానిక రెవెన్యూ గార్డెన్ కరీంనగర్ నందు ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు బ్రూస్ మార్షల్ ఆర్ట్స్ అద్వర్యం లో జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు మరియు కరాటే పోటీలలో జడ్పీ హెచ్ ఎస్ గర్ల్స్, మోడల్ పాఠశాల విద్యార్థులు, ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు, జడ్పీ హెచ్ ఎస్ దమ్మన్నపేట్ పాఠశాల విద్యార్థులు అందరూ సైమా అకాడమీలో శిక్షణ తీసుకొని రాష్ట్ర స్థాయి పోటీలలో 28మంది క్రీడాకారులు పాల్గొని 25 బంగారు పథకాలు 3 వెండి పథకాలు సాధించి ఛాంపియన్షిప్ ని కైవసం చేసుకున్నారు అని అకాడమీ కోచ్ విక్రం తెలిపారు. ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న క్రీడాకారులను సైమా అకాడమీ ఫౌండర్ విద్య సాగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా సైమా అకాడమీ కోచ్ లు శ్రీనివాస్, సంజన, కోల అక్షితలు మరియు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉష సెక్రటరీ విక్రం అభినందుంచారు.


## పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల జీతాలు వెంటనే విడుదల చేయాలి



**-మోడం తిరుపతి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు...**

**హసన్ పర్తి సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రం స్థానిక మండల ఆఫీస్ నందు పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే మంజూరు చేయాలని హనుమకొండ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మోడెం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 32 జిల్లాలలోని 1579 మంది ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుగా మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్నాము. కాగా రాష్ట్రంలో విధులలో ఉన్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూన్ 2025 న పొందమన్నారు. గతంలో పొందిన మా వేతనం రూ. 22750 కి బదులుగా రూ. 19500 ఖాతాలలో జమ అవుతున్నాయని ఇలా వేతనాలు తగ్గించి ఇవ్వడం వలన ఆర్థికముగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లుకు వెంటనే జీతాలు విధుల చేయాలనీ ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు. అలాగే తమకు ఇంతవరకు ఉద్యోగ భద్రత కాని,ఎలాంటి సౌకర్యాలు కాని కల్పించలేదు. కావున ఇప్పటికైనా మా చిరు ఉద్యోగుల ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని మేము ఎదురుచూసె హెచ్ ఆర్ పాలసీని వెంటనే అమలు అయ్యే విధంగా ప్రభుత్వానికి కోరుతున్నాము. వెంటనే పెండింగ్ లో ఉన్న జూలై, ఆగస్టు 2025 వరకు గల రెండు నెలల వేతనాలు చెల్లించాలని కోరుతున్నట్టు తెలియజేసారు. దానిలో భాగంగానే మా సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి సెప్టెంబర్ లో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడానికి ఆపరేటర్ల సంఘం తరుపున హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం ఆపరేటర్లు సంగీత,కిరణ్,సురేష్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో రోజురోజుకూ పెరిగిపోతున్న కుక్కలు బెడద..



**-అధికారులు స్పందించి కుక్కలను పట్టుకెల్లాలి గ్రామస్తుల ఆవేదన...**

**నిజాంపేట సెప్టెంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతున్న కుక్కల కారణంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకునే వారు లేరని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ కుక్కల నుండి విముక్తి కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## అల్వాల్ ఫైర్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం రాజకీయ వాదోపవాదాలకు దారితీసిన అభివృద్ధి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 9 మన వార్త :**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా అల్వాల్ ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఫైర్ స్టేషన్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు దఫాలుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఫైర్ ఆఫీసర్, జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లకు లేఖలు రాశారు. అసెంబ్లీ సమావేశాల్లో, జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాల్లో ఈ అంశాన్ని పునరావృతంగా ప్రస్తావించారు. చివరికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసి, 11 గుంటల స్థలానికి ఎన్ఓసి తెప్పించడంతో ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయని బిఆర్ఎస్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. అయితే, ఈ అభివృద్ధి చుట్టూ రాజకీయ వాదోపవాదాలు ముదురుతున్నాయి. కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, అల్వాల్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ "1978లో అప్పటి మంత్రి పి. జనార్ధన్ రెడ్డి 2000 గజాల స్థలాన్ని అలాట్మెంట్ లెటర్ ఇచ్చారు. అప్పటి నుండి ఈ స్థలాన్ని కాపాడటంలో అల్వాల్ యూత్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించింది. పలుమార్లు ఆక్రమణ దారుల నుండి రక్షించాం. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అల్వాల్ యూత్ అసోసియేషన్తో మాట్లాడి, ఫైర్ స్టేషన్ కోసం ఈ స్థలాన్ని ఒప్పించారు. నిజానికి ఈ స్టేషన్ శాంక్షన్ కావడం ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకుడు లక్ష్మీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ "2022లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఫైర్ స్టేషన్లను కేటాయించింది. 2024లో అల్వాల్ ఫైర్ స్టేషన్ సాంక్షన్ అయింది. మొదట పలు స్థలాలు పరిశీలించినప్పటికీ, అల్వాల్ యూత్ అసోసియేషన్తో చర్చించి ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. ప్రమాదాల సమయంలో ఇప్పటికీ ప్యాట్నీ,జీడిమెట్ల వంటి ప్రదేశాల నుండి కనీసం 10 కిలోమీటర్ల దూరం నుండి ఫైర్ సిబ్బంది రావాల్సిన పరిస్థితి ఉండేది. అల్వాల్ ప్రజలకు సత్వర సహాయం అందించేందుకు ఈ ఫైర్ స్టేషన్ తప్పనిసరి. దీనికోసం మైనంపల్లి హనుమంతరావు కలెక్టర్, ఫైర్ ఆఫీసర్, జిహెచ్ఎంసి అధికారులతో నిరంతరం కృషి చేశారు. నేడు ఈ ఫైర్ స్టేషన్ పనులు మొదలవ్వడానికి ఆయనదే పునాది" అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు "ఫైర్ స్టేషన్ నిజంగా నిర్మాణ పనులు మొదలయ్యేలా చేసినది మాత్రం రాజశేఖర్ రెడ్డి పట్టుదలే" అని అన్నారు. అల్వాల్ ఫైర్ స్టేషన్ చుట్టూ రాజకీయ ఆరోపణలు, ప్రతిఆరోపణలు కొనసాగుతున్నా, స్థానిక ప్రజలు మాత్రం ఎవరి కృషి అయినా సరే, అభివృద్ధి జరగడం మాకు ముఖ్యమైంది అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ మాండలిక భాషా దినోత్సవ [కాళోజీ జయంతి] వేడుకలు...



**గంభీరావుపేట సెప్టెంబర్ 9 మన వార్త ప్రతినిధి** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలుగు విభాగ అధ్యాపకులు యం.దీపిక మరియు ఇ.భార్గవి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన తెలంగాణ మాండలిక భాషా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,కాళోజి జయంతిని పురస్కరించుకుని కళాశాలలో తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని జరపడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి- అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు.కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట. 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణ ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతను గేయాల్లో రూపుకడతాయి.ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక,పుట్టుక నీది-చావు నీది-బతుకంతా దేశానిదీ ఎవని వాడుక భాష వాడు రాయాలె. ఇట్ల రాస్తే అవతలోనికి తెలుస్తదా అని ముందర్నే మనమనుకునుడు, మనను మనం తక్కువ చేసుకున్నట్లె. ఈ బానిస భావన పోవాలె. నే నెన్నో సార్లు చెప్పిన. భాష రెండు తీర్లు - ఒకటి బడి పలుకుల భాష, రెండోది పలుకు బడుల భాష. పలుకు బడుల భాషగావాలె"అంటు తెలంగాణ మాండలిక భాష, యాస గొప్పతనాన్ని తెలియజేసారని, విద్యార్థులు భాషకు సంబంధించిన చిత్రాలు వేసినందుకు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు తెలుగు విభాగ అధిపతులను, విద్యార్థులను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు,టాస్క్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, ఎన్.ఎస్.ఎస్. పిఓ పాక ధర్మపురి,ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్. కె.వి. భిక్షమయ్య,ఎ.మనోహర్, బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శైలజ, జగన్నాథం, రవిందర్, రమ్య,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయంలో అద్భుత ఫలితాలు




**-జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...**

**రామాయంపేట సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి)** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే రైతులు తక్కువ ఖర్చుతో, తక్కువ శ్రమతో అధిక దిగుబడులు సాధిస్తూ అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారి దేవ్‌కుమార్ తెలిపారు.మంగళవారం నాడు రామయంపేట మండలం, దామరచెరువు గ్రామ శివారులో రైతు శ్రీధర్‌రావు పొలంలో నానో యూరియా డ్రోన్ పిచికారీ అవగాహన కార్యక్రమం మరియు క్షేత్ర ప్రదర్శనను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాలో కేవలం 30 నత్రజని మాత్రమే పంటకు అందుతుంది, మిగతా పోషకాలు నీటిలో కలిసిపోవడం లేదా గాలికి ఆవిరైపోవడం వల్ల రైతులు ఎక్కువ మోతాదులో ఎరువులు వాడాల్సి వస్తుందని తెలిపారు.ఒక అర లీటర్ నానో యూరియా = ఒక 45 కిలోల యూరియా బస్తా సమానమని, దీని వాడకం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని అన్నారు,నానో యూరియా వినియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ విస్తృత ప్రచారం చేపడుతోందని, రైతులు ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా, డ్రోన్ టెక్నాలజీ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు.సాంప్రదాయ పద్ధతిలో పిచికారీకి ఎకరాకు సుమారు 200 లీటర్ల నీరు, రెండు గంటల సమయం, ఇద్దరు కూలీలు అవసరమవుతుందని, అలాగే రైతులు నేరుగా పురుగుమందుల ప్రభావానికి గురై దీర్ఘకాలికవ్యాధులు ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని తెలిపారు.డ్రోన్ పిచికారీ విధానంలో కేవలం 10 లీటర్ల నీటితో 8 నిమిషాల్లో ఒక ఎకరం పిచికారీ పూర్తవుతుందని, ఇది శ్రమను తగ్గించడంతో పాటు చీడపీడల నియంత్రణలో అత్యంత సమర్థవంతమైన పద్ధతిగా ఉపయోగపడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సహాయ సంచాలకులు రాజ నారాయణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీనివాస్, ప్రవీణ్, ఇఫ్కో ప్రతినిధి చంద్రబాబు నాయుడు, ప్రాథమిక సహకార సంఘం సీఈవో నర్సింలు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## లయన్స్ 320 మల్టిపుల్ ఉత్తమ కార్యదర్శిగా డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి...




**రామాయంపేట సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి)** రక్త అవయవ దానాలపై సంపూర్ణమైన అవగాహన కల్పించాలని, ముఖ్యంగా మారుమూల గ్రామాలలో యువత కు అవగాహన కల్పించే సేవా కార్యక్రమాలను చేపట్టాలని లయన్ హనుమండ్ల రాజిరెడ్డి మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ అన్నారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ కొంపల్లి కె.వి.ఆర్ కన్వెన్షన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్రంలోని అవార్డుల ప్రధానోత్సవంలో అన్నారు. రాష్ట్రంలోని 320 ఏ, బి, సి,డి, ఈ, ఎఫ్, జి, హేచ్, 8 లైన్స్ జిల్లాల్లో గల లయన్స్ సభ్యులలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులను ప్రధానం చేస్తూ అన్నారు. కాగా రెండున్నర దశాబ్దాలుగా రక్త,అవయవ దానాల అవగాహనకు విశేష కృషిని గుర్తిస్తూ రామాయంపేట చెందిన ఏలేటి రాజశేఖర్ రెడ్డిని 2024-2025 సంవత్సరానికి గాను లయన్స్ మల్టిపుల్ 320 నుండి ఎంపిక చేసినట్లుగా తెలిపారు.సోమవారం సాయంత్రం హైదరాబాదులోని కె.వి.ఆర్ కన్వెన్షన్, కొంపల్లి లో తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ సమ్మేళనంలో 8 జిల్లాల నుండి ఉత్తమ సేవలందించిన వారిని అవార్డులతో సన్మానించడం జరిగింది.ఈనాడు సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన రక్త, అవయవాదానాల అవగాహనకు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉందని లయన్స్ ఇండియా ప్రతినిధి లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు.లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫిబ్రయిషియో అలివేరా రూపొందించిన కార్యక్రమాలలో రక్త, అవయవ దానాల ఆవశ్యకత కూడా ఒకటని లయన్స్ కానిస్టిట్యూషన్ ఏరియా లీడర్ లయన్ ఆర్.సునీల్ కుమార్ అన్నారు... సంవత్సర కాలంలో లయన్స్ జిల్లా 320డి లో అన్ని వర్గాలకు, ఆర్తులకు ఎన్నో రకాల సేవలను అందించామని, అవసరం ఉన్నవారికి ఆపద సమయంలో రక్తమును కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,అలాగే అవయవ దానము మరియు శరీర దానం లకు పలువురు ముందుకు వచ్చారని లయన్స్ గవర్నర్ నగేష్ పంపాటి తెలిపారు. లయన్ ఏ. అమర్నాథ్ రావు నూతన గవర్నర్, లయన్ ఎం. విజయలక్ష్మి, జిల్లా మొదటి వైస్ గవర్నర్, లయన్ డి. నరసింహారాజు జిల్లా రెండవ వైస్ గవర్నర్ పలు జిల్లాల నుండి వచ్చిన లయన్స్ గవర్నర్లు మాజీ గవర్నర్లు, గ్యాట్ లీడర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. రక్త అవయవ దానాల అవగాహనకు సామాజిక మాధ్యమాలలో మరియు పత్రికలలో ప్రత్యేక కృషి చెయ్యడానికి సహకరిస్తున్న పాత్రికేయ సోదరులకు, అధికారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, లయన్స్ నాయకులకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు....

## మైనంపల్లి హనుమంత్ రావు జనప్రియ ఆర్కేడియా వాసుల సమస్య పరిష్కారం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 9 మన వార్త :** అల్వాల్ జీతం సర్కిల్ అని 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ జనప్రియ తాగునీటి సమస్య ను మైనంపల్లి హనుమంత్ రావు ఆధ్వర్యంలో ఇచ్చిన మాటకు కట్టుబడి,జనప్రియ ఆర్కేడియా వాసుల కోసం డిస్కనెక్ట్ అయిన త్రాగునీటి కనెక్షన్‌ను తిరిగి ప్రారంభింపజేశారు.తుడిమెల్ల మల్లికార్జున్ ఆల్వాల్ సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు %డ% సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ.ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను సమయానుకూలంగా పరిష్కరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం, లక్ష్యం అని ఈ సందర్భంగా స్పష్టమైంది.జనప్రియ ఆర్కేడియా వాసులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,మా త్రాగునీటి సమస్యను పట్టించుకుని వెంటనే పరిష్కారం చూపిన మైనంపల్లి హనుమంత్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## కుప్పకూలిన హాస్టల్ భవనం తప్పిన భారీ ప్రమాదం



**-భయాందోళనలో తల్లి తండ్రులు...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 9 (మన వార్త):** గురుకుల హాస్టల్ భవనం కుప్ప కూలడంతో గాయాల పాలైన ముగ్గురు విద్యార్థులు జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండల గ్రామం లింగంపల్లి లో తెలంగాణ గురుకుల పాఠశాల హాస్టల్ బిల్డింగ్ కుప్పకూలిన సంఘటన తెలిసి విద్యార్థుల తల్లి తండ్రులు భయాందోళనలకు గురి అవుతున్నారు. భారీ వర్షాలకు గోడలన్నీ తడిసి కుప్ప కూలినట్టు తెలిసింది. పాతకాలం కట్టడాల సామర్థ్యాన్ని పరీక్షించాల్సిన అధికారుల నిర్లక్షంతో భవనం కుప్ప కూలినట్లు స్పష్ట మవుతుంది. స్కూలు నడుస్తున్న సమయంలో హాస్టల్ భవనం కూలడంతో ప్రాణహాని జరగలేదు. శిథిలావస్థకు చేరిన భవనాల సామర్థ్యాన్ని పరీక్షించి, విద్యార్థులను సురక్షిత ప్రాంతలకు తరలించాలని విద్యార్థుల తల్లితండ్రు డిమాండ్ చేస్తున్నారు.

## మట్టేవాడ పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం మట్టవాడ పోలీస్ స్టేషన్ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు అధికారులు మొక్క ను అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం స్టేషన్ రెసెప్షన్ సిబ్బంది,స్టేషబ్ సిబ్బంది పనితీరుతో పాటు,పోలీస్ స్టేషన్ లో అత్యధికంగా నమోదు అయిన కేసులు, స్టేషన్ పరిధిలోని కాలనీ ల వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్ స్పెక్టర్ కరుణాకర్ ను అడిగి తెలుసుకున్నారు.సీపీ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏ ఎస్పీ శుభం పాల్గొన్నారు.

## నేడు రైతు వేదికలో జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 9( మన వార్తా ప్రతినిధి)**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జాతీయ మొక్కల సంరక్షణ కేంద్రం వారి సహకారంతో రైతులకు జీవ నియంత్రణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు, మండలంలోని రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘ సభ్యత్వాలు తీసుకున్న వేములవాడ పట్టణ మున్నూరు కాపులు



**వేములవాడ సెప్టెంబర్ 09 ( మన వార్త ప్రతినిధి )**

వేములవాడ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సభ్యత్వాల నమోదులో భాగంగా వేములవాడ పట్టణానికి చెందిన మున్నూరు కాపు కుల బాంధవులు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి వరాల దేవయ్య ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో భాగంగా వేములవాడ పట్టణ మున్నూరుకాపు సంఘం గౌరవ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా స్టార్ త్రినేత్రం జిల్లా స్టాప్ రిపోర్టర్ చేకూర్తి నవీన్, ఉడుతల బాలకృష్ణ ఉపాధ్యాయుడు,సభ్యత్వాలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వరాల దేవయ్య మాట్లాడుతూ తొందరలో వేములవాడ పట్టణంలో ఉన్నటువంటి మున్నూరు కాపులు అందరూ ఐకమత్యంతో రాష్ట్ర సంఘంలో సభ్యత్వం తీసుకొని మన మున్నూరు కాపు కులాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు ఇంకా వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపులు రాష్ట్ర మున్నూరు కాపు సంఘ సభ్యత్వాలు తీసుకోవాలంటే వరాల దేవయ్యని సంప్రదించండి అని ఈ సందర్భంగా తెలియజేశారు

## పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా గణపతిరాజ్ గౌడ్



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**

సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా గణపతిరాజ్ గౌడ్ నియామకం.కరీంనగర్ జిల్లా ఇళ్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన గీతా వృత్తిదారుడు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ ను సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమిస్తు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ఆదేశాలు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గత 8 సంవత్సరాలుగా సర్వాయి పాపన్న పోరు వారసుడిగా సంఘానికి గౌడ గీతా వృత్తిదారుల సంక్షేమానికి పాటు పడుతున్న గణపతి రాజ్ గౌడ్ ను తిరిగి 2వసారి గుర్తించి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినదుకు గణపతి రాజ్ గౌడ్ మాట్లాడుతు గీతా వృత్తిదారులకు ఎల్లపుడు అందుబాటులో ఉండి రాష్ట్ర నాయకత్వానికి విధేయుడుగా పాపన్న అందించిన స్ఫూర్తితో రాజకీయాలకు అతీతంగా సేవలు అందిస్తానని గణపతిరాజ్ గౌడ్ అన్నారు.నా మీద నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.


## తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):**

కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.బీ రమేష్ అధ్యక్షతన మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి డా. కొత్తి రెడ్డి మల్లారెడ్డి హాజరయ్యారు.అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కాళోజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కాళోజీ మహోన్నత వ్యక్తిత్వం కలవాడని, తెలంగాణ భాష, యాస, సంస్కృతి కోసం నిరంతరం పాటు పడ్డారని అన్నారు. సాంస్కృతిక వికాసంలో తెలంగాణ-తెలుగు భాషా సాహిత్యాల పాత్ర అనే అంశంపై తెలంగాణ భాషా సాహిత్యం ప్రాముఖ్యతను గురించి ముఖ్య అతిథి మల్లారెడ్డి విద్యార్థులకు వివరించారు.కాళోజీ కవితలను ఉదహరిస్తూ కాళోజీ వ్యక్తిత్వాన్ని వివరించారు. కాళోజీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలని సూచించారు. అనంతరం మల్లారెడ్డిని అధ్యాపకులు, అధ్యాకేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఎం శ్యామల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు కుమా ర్ , అకడమిక్ కో-ఆర్డినేటర్ రాజేంద్రం ,స్టాఫ్ క్లబ్ సెక్రెటరీ గణేష్ , ఉమా కిరణ్ , మాధవి , రాజ్ కుమార్ , కిరణ్ కుమార్ , ఎంబాడి రవి, శ్రీనివాస్ రెడ్డి , రవీందర్ ,శ్రీనివాస్,సుష్మ, రవిప్రకాష్ , డా, స్వప్న,అరుణ్ కుమార్ ,రమేష్ , శివకృష్ణ, సాయి, ప్రశాంత్,తిరుపతి, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జున పాల డైరీ ఔదార్యం..



**హుజూరాబాద్,సెప్టెంబర్,09 (మన వార్త ప్రతినిధి):** నాగార్జున డైరీ లో పాల వాహనం నడుపుతూ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందిన కేశపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ కుమార్తె అయిన మూల శాన్వి పేరుపైన నాగార్జున డైరీ యాజమాన్యం రూ. 1,50,000 తాడికల్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది. ఇట్టి పత్రాలను స్వీకరించినా అతని భార్య లావణ్య ఆమె తల్లిదండ్రులు రాకేష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతంతో మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు కి మరియు అందుకు కృషి చేసిన ఏజీఎం ఆకునూరి సుధాకర్ , సిసిఎం మల్లారెడ్డి, సూపర్వైజర్ నరేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇ ఓ రాజన్నకు సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో గోపగోని రాజన్న జూనియర్ అసిస్టెంట్ గా19 సంవత్సరాలు విధులు నిర్వహించారు. కరీంనగర్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఈవోగా సిరిసిల్ల పోచమ్మ గుడిలో ఈవోగా ప్రమోషన్ రావడం జరిగింది. ప్రమోషన్ వచ్చిన తర్వాత మొదటిసారి ఇల్లంతకుంట గుడికి వచ్చిన ఈవో రాజన్న ను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఇల్లంతకుంట దేవస్థానంలో పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేసి మెమొంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు కిషన్ రెడ్డి ,గోపాల్ రెడ్డి, మల్లేష్ ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఐక్యతను చాటుకున్న కరీంనగర్ జిల్లా క్రైస్తవులు



**-కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనార్టీ సదస్సు...**


**కరీంనగర్ సెప్టెంబర్ 9 ( మన వార్త )** క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులతో నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు రాజకీయంగా సామాజికంగా ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. ప్రభుత్వ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కులం సర్టిఫికెట్ జారీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రిస్టియన్ సంఘాలు కమ్యూనిటీ హాళ్లు, చర్చిలు నిర్మించుకునేందుకు చేసుకుంటున్న దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు క్రిస్టియన్ స్మశాన వాటికలకు సంబందించిన భూమి కేటాయింపు లను వేగవంతం చేయాలనీ అన్నారు. విద్యా ఉపాధి రంగం లో క్రిష్టియన్లు రాణించాలని తెలిపారు క్రిస్టియన్స్ అందరూ ఐకమత్యం తో. మెలగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమలను సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను అర్హులైన మైనారిటీల కుటుంబాలకు అందజేస్తామని అన్నారు. తదనంతరం సమావేశానికి అధిక సంఖ్యలో క్రైస్తవ ప్రతినిధులు హాజరవ్వడానికి కృషిచేసిన జిల్లా మైనారిటీ ఫీల్డ్ అధికారి అశోక్ ను అభినందించారు ఈ సమావేశంలో డిఆర్ఓ, ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వ,ర్లుపాస్టర్లు , క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇసుక తరలింపును అడ్డుకున్నగ్రామస్తులు



**దేవరకద్ర,సెప్టెంబర్09(మన వార్త ప్రతినిధి)** మా గ్రామం నుంచి ఇసుకను తరలించి మా నోట్లో మన్ను కొట్టొద్దు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆజ్జకొల్లు గ్రామస్తులు అడ్డుకున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం ఆజ్జకొల్లు గ్రామం సమీపంలో వాగు నుంచి కొత్తకోట మండలంలోని వివిధ గ్రామాలకు ఇసుక తరలించవద్దని ఆందోళన చెందారు. ఇసుక తరలిస్తే భవిష్యత్ లో ఆజ్జకొల్లు గ్రామానికి అవసరాలకు పేదలకు ఇల్లు కట్టుకోవడానికి,రైతులకు పంటలు పండించుకోవడానికి సాగునీరు ప్రశ్నార్థకమవుతుందని అంటున్నారు. ఇసుకను తరలిస్తే భూగర్భ జలాల మట్టం పూర్తిగా తగ్గిపోయి మా పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందని,ఇక్కడ నుంచి ఇసుకను తరలించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎమ్మార్వో డ్రైవర్ కంప్యూటర్ ఆపరేటర్ గా చలామణి..!




**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 9, మనవార్త** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎమ్మార్వో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా చలామణి అవుతున్న ఎమ్మార్వో డ్రైవర్. కంప్యూటర్ ఆపరేటర్ గా ఒక డ్రైవర్ ఉండడానికి అతనికి ఉన్న అర్హతలు ఏంటని ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు. ఎమ్మార్వోనే ప్రజలను పీడుస్తున్నాడు అనుకుంటే ఆయన డ్రైవరు కంప్యూటర్ ఆపరేటర్ గా చలామణి అవుతూ ప్రజలకు కావలసిన పనులను ఆలస్యం చేస్తూ నానా రకాలుగా ఇబ్బందిలకు గురి చేస్తున్నాడని, కంప్యూటర్ ఆపరేటర్ గా ఒక డ్రైవర్ కి అధికారం ఎవరిచ్చారని మండిపడుతున్న ప్రజలు. ఎమ్మార్వో తో ఏదైనా పని ఉంటే డ్రైవర్ను కలిస్తే ఆ పని ఇట్టే అయిపోతుందని, డ్రైవర్ను కలవకపోతే చెప్పులు అరిగే వరకు తిప్పుతూనే ఉంటారని, ఎమ్మార్వో కంటే డ్రైవర్ పెత్తనమే ఎక్కువైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. పైసలిస్తే కానీ ఫైలు ముందుకు జరగని పరిస్థితిలో హాసన్పర్తి మండల ఎమ్మార్వో ఆఫీస్ ఉందని, డ్రైవరు నుంచి మొదలుపెడితే ఎమ్మార్వో వరకు డబ్బులు ఇస్తేనే పనిచేసే పరిస్థితి ఉందని, ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. ఇప్పటికైనా కంప్యూటర్ ఆపరేటర్ గా మంచి అధికారిని నియమించాలని, మా సమస్యలు తొందరగా పరిష్కరించాలని, లేనిచో ఆర్డిఓ కి, కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్న ప్రజలు.

# ఎల్లాపూర్ గ్రామంలో ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి

**హసన్ పర్తి సెప్టెంబర్ 09(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా వరంగల్ మునిసిపాలిటీ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో వీరబోయిన తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ,వివిధ పార్టీల నాయకులు,సామాజిక వాదులు,గ్రామ ప్రజలు ఘనంగా కాళోజి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబోయిన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ తొలి పొద్దు కాళోజి అని అక్షర రూపం దాల్చిన,ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ వందేళ్ల కిందట పుట్టి వెయ్యేళ్లకు సరిపడా మెదళ్లను కదలించిన ఈ శతాబ్దపు మేటి కవి మనహొకాళోజీ అని ప్రజల బ్రతుకు కోసం కవిత్వం వ్రాసిన ప్రజాకవి,ప్రజల ఆత్మగౌరవం కోసం హక్కులు అడిగిన ప్రజల మనిషి కాళోజి,తెలంగాణ ప్రజల యాస,భాషకు ఊపిరి పోసి స్వరాష్ట్ర కాంక్షను రగిలించి,తెలంగాణ ఉద్యమానికి ఊపిరి కాళోజి,తెలంగాణ ఉద్యమం నడిపిన ప్రజావాది,మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి,ఊపిరి ఉన్నంత వరకు,తన కలం ప్రజల కోసమై కవాతు చేసిందని అని కాళోజి ఉద్యమస్ఫూర్తిని కొనియాడారు. ఇదే విధంగా ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర ప్రకాష్ మాట్లాడుతూ తనహొహొకలంతో సమాజాన్ని మేలుకొలిపి తన అక్షరాలతో తెలంగాణ ప్రజలను ఎంతో చైతన్యం చేసిహొతన త్యాగానికి స్ఫూర్తిగా సామాజిక తెలంగాణ వర్ధిల్లాలి అని కాళోజి త్యాగాన్ని సామాజిక సేవను గుర్తు చేశారు. గ్రామ మాజీ ఎంపిటిసి కల్వచర్ల సుదర్శన్ మాట్లాడుతూ పుట్టుక చావు కాళోజీ ది కానీ జీవితాంతం సమాజం కోసం తెలంగాణ కోసం బ్రతికి పోరాటం చేశాడని అని కాలోజి యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ దేవన బోయిన కుమారస్వామి మాట్లాడుతూ కాళోజి తను రాసిన అక్షరాలతో ఎంతోమందిని చైతన్యం చేసి తన అక్షర తూటాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులను తయారుచేసి ప్రత్యేక రాష్ట్ర సాధనలో కాళోజీ పాత్ర ప్రత్యేకమని కాలేజీ యొక్క గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా జై భీమ్ వేణు మాట్లాడుతూ కాలోజీ ఆలోచనలను సమాజంలో నిత్యం కొనసాగించాలని. కాళోజి పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాడి రామకృష్ణారెడ్డి,గంగిళ్ళ భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు రేణుకుంట్ల రాజయ్య,నేదునూరి సాంబయ్య,గోలి విద్యాసాగర్ రెడ్డి ,గోపరాజు కుమారస్వామి,గాజుల రాజు, బొర్రహొతిరుపతి,మెడికల్ షాపు రాజు,వీరబోయిన తిరుపతి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# చేనేత కార్మికులకు వైద్య పరీక్షలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 09( మన వార్త ప్రతినిధి ):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల జమ్మికుంట పట్టణంలోని చత్రంజి చేనేత సంఘం లో వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఎన్ సి డి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది, షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు మరియు ఎన్ సి డి పరీక్షలు చేశారు. ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్సీడీ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు పంపిణీ చేశారు. డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు. బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ,డాక్టర్ మహొన్నత పటేల్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి,పంజాల ప్రతాప్ గౌడ్ చత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మంజుల,రజిత మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకిటి ఆగం రెడ్డికే జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ




**-నల్లవెల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు...**

**ఉప్పల్, మన వార్త, 09 సెప్టెంబర్** చిలుక నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి జన్మదిన వేడుకలు డివిజన్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిలుక నగర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆగిటి ఆగం రెడ్డిని కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పండ్ల పంపిణీ చేశారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆగం రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా పురోగతి సాధించాలని, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఆగం రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడు మీ ఆదరాభిమానాలు ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజార్ జగన్ గౌడ్, కొంపల్లి బాలరాజ్ ముదిరాజ్, ఓర్సు పెంటయ్య, అమరేశ్వరి, సుశీల, ప్రేమలత, అమర్, సత్యం, గణేష్, శ్రీ రాములు, శంకర్, కిరణ్, రమేష్, జంగయ్య, జగదీశ్, రమేష్ గౌడ్, రాము, శివ నాగేశ్వర్ రావు, భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేట పోలీస్‌స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు...



**రామాయంపేటసెప్టెంబర్ 9 ( మన వార్తా ప్రతినిధి)** రామాయంపేట పోలీస్‌స్టేషన్‌ను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు, పలు విభాగాలను, స్టేషన్ రికార్డులు, కేసుల రిజిస్టర్లను పరిశీలించి పనితీరు గురించి సంబంధిత అధికారులను ఆరా తీశారు. స్టేషన్ పరిధిలో నేరాల స్థితిగతులు, చట్టవ్యవస్థ పైన ఎస్పీ వివరాలు అడిగి తెలుసుకున్నారు,పోలీసులు ప్రజలతో మర్యాదగా ప్రవర్తిస్తూ మరింత దగ్గరగా ఉండి, సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. స్టేషన్ శుభ్రత, రికార్డు నిర్వహణలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా మరింత కృషి చేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు, జిల్లా వ్యాప్తంగా పాన్ బ్రోకర్స్ లపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నేర నిరోధక చర్యలు, మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్సై బాలరాజు లు ఉన్నారు.

## పునః మూల్యాంకనం చేయండి..
### లేదంటే మెయిన్స్ మళ్లీ నిర్వహించండి

మొదటి పేజీ తరువాత...

గ్రూప్-1 మెయిన్స్‌లో జవాబు పత్రాల మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు, తెలుగు మాధ్యమంలో జవాబులు రాసిన వారికి అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు సుదీర్ఘ విచారణ నిర్వహించారు. పేపర్లు దిద్దిన వారిలో ఎక్కువ మందికి తెలంగాణ చరిత్రపై అవగాహన లేదని, దానివల్ల మార్కుల కేటాయింపులో అన్యాయం జరిగిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదించారు. సబ్జెక్ట్ నిపుణులతోనే జవాబు పత్రాల ముల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇటీవల ఏపీలో నిర్వహించిన గ్రూప్-1లోనూ ఇంగ్లీష్ మీడియం అభ్యర్థులే అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడించారు. అభ్యర్థులు రాసిన జవాబుల ఆధారంగానే తప్ప మాధ్యమం ఆధారంగా ఉండవని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టుకు తెలిపారు. పిటిషినర్ల వాదనల్లో వాస్తవం లేదని వివరించారు. ఇరువైపులా వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు మంగళవారం ఉత్తర్వులు వెలువరించారు. జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను రద్దూ చేస్తూ తీర్పునిచ్చారు.

## రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తల దించుకునేవాడు

మొదటి పేజీ తరువాత...




తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒకరు ఏమో కాళేశ్వరం తిట్టుడు మరొకరు కాళేశ్వరం మొక్కుడు.. రూ. 7000 కోట్లతో నువ్వు ప్రారంభించబోతున్న ఈ పథకం కాళేశ్వరం నీళ్లతో కాదా..? మల్లన్న సాగర్ కట్టింది వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంట.. మల్లన్నసాగర్ 2008, 2009లో రాజశేఖర్ రెడ్డి కట్టిండు అని అంటున్నాడు.. అనంతగిరి 1.70టీఎంసీ, ఇమాంబాద్ రిజర్వాయర్ 1.5 టీఎంసీ, తడకపల్లి రిజర్వాయర్ 1 టీఎంసీ, తిప్పారం రిజర్వాయర్ 1 టీఎంసీ అన్ని కలిపి ఐదు టీఎంసీలే.. ఐదు టీఎంసీలు మాత్రమే ప్రాణహిత చేవెళ్ల డీపీఆర్‌లో ప్రతిపాదించారు.. మల్లన్న సాగర్ కెపాసిటీ 50 టీఎంసీలు.. కేంద్ర ప్రభుత్వానికి 2008లో డీపీఆర్ పంపితే 2012లో డీపీఆర్‌ను తిప్పి పంపింది సీడబ్ల్యూసీ. ఈ ఐదు టీఎంసీల సామర్థ్యంతో 16 ఎకరాలకు నీళ్లు పారవు. రిజర్వాయర్లకు కెపాసిటీ పెంచుకోండి అని డీపీఆర్‌ను రిజెక్ట్ చేసింది సీడబ్ల్యూసీ. రాజశేఖర్ రెడ్డి బతికుంటే ఈ అబద్ధాలు విని సిగ్గుతో తలదించుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. సాగునీటి అవసరాల కోసం కేసీఆర్ 50 టీఎంసీల మల్లన్న సాగర్ నిర్మించారు. ఇదే రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ కట్టవద్దని 48 గంటలకు దీక్ష చేసిండు.. 2016లో మల్లన్న సాగర్ కట్టాలంటే ప్రజలందరూ రెఫరండం తీసుకుని కట్టాలని దీక్ష చేసిండు అప్పుడు రేవంత్ రెడ్డి.. మల్లన్న సాగర్ కడితే ఆ ప్రాజెక్టు కింద ఒక్కొక్క రైతుకు రెండు ఎకరాలు పండే భూమిని ఇవ్వాలి అని అన్నాడు.. మూసీలో దాదాపు 300 ఇళు ఖాళీ చేయించిండు రేవంత్ రెడ్డి.. అడ్డుకునే తెలివి నీది రేవంత్ రెడ్డి మల్లన్నసాగర్‌కు అడ్డం పడ్డది నువ్వు.. మల్లన్న సాగర్‌లో ప్రజలందరినీ ఒప్పించి మెప్పించి 99 శాతం ప్రజలు కాన్సెంట్ అవార్డు ఇష్టపూర్వకంగా ఇచ్చారు.. మూసీలో మొన్న 300 ఇళ్లను కూలగొట్టిన రేవంత్ రెడ్డి.. చివరికి కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్‌లు మాత్రమే వాళ్ళకి ఇచ్చి ఒక రూపాయి కూడా ఇవ్వలేదు.. మల్లన్న సాగర్‌లో భూమి కోల్పోయిన వారికి అమ్ముకునే హక్కులతో కూడిన 250 గజాల్లో సొంత ఇంటిని కట్టించినం రేవంత్ రెడ్డి మేము.. రెండున్నర లక్షల ఆర్అండ్ఆర్ ప్యాకేజ్ ఇచ్చినం. 18 దాటినవారికి కూడా నష్టపరిహారం ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మూసీలో ఖాళీ చేయించిన వారికి రూ. 25 వేల చెక్కు ఇచ్చిండు.. ఆ చెక్కులు కూడా బౌన్స్ అయినయ్.. కేసీఆర్ దేశంలో ఎక్కడలేని విధంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్న సాగర్ నిర్వాసితులకు కట్టించాడు.. మూసి నిర్వాసితులకు 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## రోజుకు 10 వేల అడుగులు వేశారంటే..



**-అనారోగ్యానికి ఫుల్ స్టాప్ పెట్టినట్టే..**

ఏళ్లుగా "రోజుకు 10,000 అడుగులు" అనే లక్ష్యాన్ని బరువు తగ్గడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి అనుసరిస్తున్న పద్ధతి. రోజుకు 10,000 అడుగులు పూర్తి చేయడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుంది. కేలరీలు బర్న్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అందుకే రోజుకు 10,000 అడుగులు నడవాలి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: రోజుకు 10000 అడుగులు వాకింగ్ చెయ్యడం అనేది ఒక అద్భుతమైన ఏరోబిక్ యాక్టివిటీ. బ్రిస్క్ వాకింగ్ మీ హృదయ స్పందన రేటును గణనీయంగా పెంచుతుంది. అందుకే ఈ పని మీరు క్రమం తప్పకుండా చెయ్యండి. జీవక్రియను పెంచుతుంది: రోజుకు 10 వేల నడక పద్ధతి వ్యాయామం తర్వాత కూడా జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా మెరుగైన బరువు తగ్గడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. రక్తంలో చక్కెరను బాగా తగ్గిస్తుంది: రోజుకు 10 వేల నడక మితమైన నడక కంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మరింత సమర్థవంతంగా నియంత్రించడంలో సహాయపడుతుందని, టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. బరువు తగ్గడంలో సహాయపడుతుంది: ఈ నడక సాంకేతికత కేలరీల వ్యయాన్ని పెంచడానికి మీకు సహాయపడుతుంద., తరచుగా స్థిరమైన నడక వేగంతో పోలిస్తే మరింత ప్రభావవంతమైన బరువు తగ్గడానికి దారితీస్తుందని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కండరాల బలాన్ని మెరుగుపరుస్తుంది: వేగవంతమైన విరామాలు ఎక్కువ తీవ్రతతో ఎక్కువ కండరాల సమూహాలను నిమగ్నం చేస్తాయి. కండరాల బలాన్ని పెంచడంలో సహాయపడతాయి. మీ ఎముకలు, కీళ్లపై తక్కువ ఒత్తిడిని కలిగిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

## నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాదారులకు షాక్..

మొదటి పేజీ తరువాత...

వేరే దేశాల నుంచి అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలుండదు. కాగా, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అనేది విదేశీయులు తాత్కాలిక ప్రయోజనాల కోసం యూఎస్‌లోకి ప్రవేశించడానికి అనుమతిస్తుంది. ఇది పర్యాటకం, వ్యాపారం, వైద్య చికిత్సలు సహా ఇతర కొన్ని పనులకు మాత్రమే ఇస్తారు. అమెరికా తాజా నిబంధనలతో భారతీయులపైనా ప్రభావం పడనున్నట్టు తెలుస్తోంది. సింగపూర్, థాయిలాండ్, జర్మనీలలో ఇంటర్వ్యూకు దరఖాస్తు చేసుకున్న భారతీయులను ప్రభావితం చేయనుంది. వారి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటాయి. అలాగే అమెరికాకు వెళ్లాలనుకునే భారతీయులు విదేశాల్లో %దీ%1 (బిజినెస్), %దీ%2 (టూరిస్ట్) వీసాల అపాయింట్‌మెంట్ పొందలేరు. అంతకుముందు భారత్‌లో వీసా ఇంటర్వ్యూలకు ఎక్కువ కాలం పట్టేది. దీంతో భారతీయ పౌరులు ఇంటర్వ్యూలకు విదేశాలకు వెళ్లేవారు. ఇకపై ఇండియాలోనే వారు ఇంటర్వ్యూకు షెడ్యూల్ చేసుకోవాలి.

## ఈ సమస్యలు ఉన్నాయా.?



**-అలోవెరా జ్యూస్‌తో ప్రమాదం..**

కలబంద అద్భుతమై మూలిక. దీనిలో ఔషధ గుణాలు మెండుగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో విటమిన్ ఏ, సీ,ఈ , బీ1, బీ2, బీ3, బీ6, బీ12లు అధికంగా ఉంటాయి. అలోవెరా జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యం బాగుపడుతుంది. ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే సులభంగా బరువు తగ్గవచ్చు. ఇది రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. అలోవెరా జ్యూస్ జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. ఇది గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలోవెరా జ్యూస్‌లో తక్కువ కేలరీలు ఉంటాయి. జీవక్రియ రేటును పెంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలోవెరా లో ఉండే విటమిన్ C రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జలుబు, జ్వరాలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలోవెరాలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు రోగ నిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుండి రక్షిస్తాయి. అలోవెరా జ్యూస్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అయితే, ఖాళీ కడుపుతో అలోవెరా జ్యూస్ తాగడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉండవచ్చు. మధుమేహం బాధితులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కలబందలో సహజంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను తగ్గించే యాంటీ డయాబెటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గించడమేకాక మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. ఈ జ్యూస్ తాగేముంపు డాక్టర్‌ను సంప్రదించడం మేలు. అలోవెరాలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని మాయిశ్చరైజ్ చేసి, మొటిమలు, మచ్చలు వంటి సమస్యలను తగ్గిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద రసం తాగితే.. చర్మాన్ని మృదువుగా తాజాగా చేయడంతోపాటు మెరుపునూ అందిస్తుంది. కురులను బలంగా మారుస్తుంది... మృదుత్వాన్నీ ఇస్తుంది. ప్రతి రోజూ పరగడపుడన కలబంద రసం తాగితే కురులు ఒత్తుగా పెరుగుతాయి. కొంతమందికి అలోవెరా జ్యూస్ కడుపులో మంట, అతిసారం వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. గర్భవతులు, పాలిచ్చే తల్లులు అలోవెరా జ్యూస్ తాగే ముందు వైద్యుడిని సంప్రదించాలి. లేదంటే మీరు సమస్యల్లో పడాల్సి వస్తుందని అంటున్నారు నిపుణులు.

## ఖాళీ కడుపుతో వేప ఆకులు తింటే



వేప ఆకులను నమలడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. వేప కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల దంతాల కుహరాల నుండి ఉపశమనం లభిస్తుంది. వేప ఆకులు చేదుగా ఉంటాయన్న విషయం అందరికి తెలిసిందే. కానీ వీటి ఆకుల ప్రయోజనం అంతా ఇంతా కాదు. కానీ వేప ఆకులు రక్తాన్ని శుభ్రపరచడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఒక వరం అని నిపుణులు పదేపదే చెబుతున్న మాట. వేప ఆకులు రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ, చర్మంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. అందువల్ల ఖాళీ కడుపుతో వేప ఆకులు తినడం వల్ల కలిగే అనేక ప్రయోజనాలను ఆయుర్వేదం ప్రస్తావించింది. ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది నోటిని శుభ్రపరచడంలో దంతాలు, చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది రక్త శుద్ధి, చర్మ ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడుతుంది. కడుపు, కాలేయం, జీర్ణక్రియ, చర్మంపై దీని ప్రభావం ఎంతగానో ఉంటుందని చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం.. వేపలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ-వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. మీరు ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 3-4 లేత వేప ఆకులను నమిలి తింటే, అది కడుపులోని అన్ని రకాల హానికరమైన కీటకాలను చంపుతుంది. అంతేకాకుండా మీకు గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలు ఉంటే మీరు వేప ఆకులను తినవచ్చు. దీనిని తినడం వల్ల అనేక రకాల కడుపు సంబంధిత సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. వేప ఆకులలో కనిపించే రసం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం వారికి ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులలో ఫ్లేవనాయిడ్లు, గ్లైకోసైడ్లు, టెర్పెనాయిడ్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి అంశాలు ఉంటాయి. అవి శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తాయి. ఇది కణజాలం ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. వేప ఆకులు శరీర కణాలను ఇన్సులిన్‌కు సున్నితంగా చేస్తాయి. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయి సమతుల్యంగా ఉంటుంది. అంటే డయాబెటిస్ రోగులు ప్రతిరోజూ ఈ ఆకులను నమిలితే వారి రక్తంలో చక్కెర ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది. వేప ఆకులు చర్మం, రక్తం నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. ఇది శరీరంలో ఉన్న అన్ని విషాలను తొలగిస్తుంది. దీని కారణంగా చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుంది. మొటిమలు ఉన్నవారు వేప ఆకులను వారి దినచర్యలో చేర్చుకోవచ్చు. వేప తినడం జీవక్రియను మెరుగుపరుస్తుంది. దీని కారణంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. వేప కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడం వల్ల దంతాల కుహరాల నుండి ఉపశమనం లభిస్తుంది. అవి నోటి పరిశుభ్రతకు కూడా సహాయపడతాయి. వేప ఆకులను నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. చిగుళ్ల వాపు తగ్గుతుంది. దంతాలు బలపడతాయి.

# తేజ సజ్జను అవమానించిందెవరు?




'హనుమాన్' సినిమాతో ఒక్కసారిగా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ అయిపోయాడు తేజ సజ్జ. ఆ సినిమాకు ముందు హీరోగా తనేమంత పాపులర్ కాదు. బాల నటుడిగా చాలా సినిమాలు చేసినప్పటికీ.. ఓ బేబీ, జాంబి రెడ్డి సినిమాలతో తనకు వచ్చిన గుర్తింపు తక్కువే. కానీ 'హనుమాన్'తో తన కెరీర్ మారిపోయింది. అలా అని అంతకుముందు అతను కెరీర్లో ఇబ్బందులు పడకుండా ఏమీ లేదు. హీరో కావాలనుకున్నపుడు అవకాశాల కోసం అతనూ దర్శక నిర్మాతల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఆ సమయంలో ఒక పెద్ద దర్శకుడు తనను ఎలా ఆశ చూపి ఎలా దెబ్బ కొట్టాడో 'మిరాయ్'కి సంబంధించిన ఓ ప్రమోషనల్ ఇంటర్వ్యూలో వెల్లడించాడు తేజ. తాను హీరో అవ్వాలనుకున్నపుడు ఎన్నో కష్టాలు పడ్డానని.. మోసాలు, రిజెక్షన్లు, అవమానాలు అన్నీ చూశానని తేజ తెలిపాడు. తనను మోసం చేసిన వాళ్లలో చాలామంది పెద్ద మనుషులు ఉన్నారని అతనన్నాడు. ఒక స్టార్ డైరెక్టర్ తనకు కథ చెప్పి షూటింగ్ మొదలు పెట్టాడని.. 15 రోజులు షూటింగ్ కూడా చేశాడని.. కానీ ఒక రోజు హఠాత్తుగా సెట్స్‌కు ఇంకో హీరో వచ్చాడని.. ఆ సినిమాలో అతనే హీరో అని అప్పుడు తనకు అర్థమైందని తేజ వెల్లడించాడు. తన కంటే ముందు ఆ హీరోకు కథ చెప్పిన ఆ దర్శకుడు.. తనకు సీన్స్ చూపించడం కోసం తనతో మాక్ షూట్ చేశాడని తర్వాత తెలిసిందని తేజ బాధాకరమైన విషయాన్ని బయటపెట్టాడు. ఇది ఎలాంటి వ్యక్తికైనా ఎంతో బాధ కలిగించే విషయం అనడంలో సందేహం లేదు.

# కోహ్లీ టెస్టు రిటైర్‌మెంట్‌పై డీకే



టెస్టుల నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న విరాట్ కోహ్లీ తిరిగి సుదీర్ఘ ఫార్మాట్ ఆడాలని, రిటైర్‌మెంట్ వాపస్ తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై తాజాగా దినేష్ కార్తీక్ స్పందించాడు. టెస్టుల్లో కోహ్లీ తనను తాను చాలా బలంగా పుష్ చేసుకున్నాడని, దీంతో అతని శరీరం ఇంకా ఆడే స్థాయిలోనే ఉన్నప్పటికీ, మనసు మాత్రం అలసిపోయిందని డీకే అభిప్రాయపడ్డాడు. ఇంకా ఆడే సామర్థ్యం ఉన్నా మానసికంగా విశ్రాంతి కావాలనే కోహ్లీ ఈ నిర్ణయం తీసుకొని ఉంటాడని అతను వివరించాడు. ఇదే సమయంలో టీమిండియా లెజెండ్ ఎంఎస్ ధోనీ గురించి కూడా డీకే సరదా కామెంట్స్ చేశాడు. ధోనీ వల్ల తాను ఊసరవెల్లిలా మారాల్సి వచ్చిందన్నాడు. ధోనీ కన్నా మూడు నెలల ముందే టీమిండియా అరంగేట్రం చేసిన డీకే.. మహీ రాకతో జట్టులో చోటు కోల్పోయాడు. పవర్ హిట్టింగ్‌తో జట్టులో ధోనీ స్థిరపడటంతో.. రీఎంట్రీ కోసం తాను రకరకాల ప్రయోగాలు చేశానన్నాడు. 'ధోనీ ఉండటంతో.. నేను ఏం చెయ్యగలనని ప్రశ్నించుకునేవాడిని. టీంలో ఓపెనర్ కోసం చూస్తున్నారని తెలిస్తే.. తమిళనాడు వెళ్లి ఓపెనింగ్ చేస్తానని అడిగేవాడిని. మిడిలార్డర్‌లో ఖాళీ ఉంటే అక్కడే ఆడేవాడిని. అలా అన్నీ చేసి, నన్ను నేనో ఊసరవెల్లిలా మార్చుకున్నా. కానీ దక్కిన స్థానాన్ని నిలుపుకోలేకపోయా. నా మీద నేను పెట్టుకున్న ఒత్తిడి వల్ల ఆశించిన స్థాయిలో రాణించలేకపోయా' అని చెప్పుకొచ్చాడు.

# అది సినిమా మాత్రమే కాదు



**–నా జీవితంలో ఓ గొప్ప వరం...**

వివాదాస్పద డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'రంగీలా'. 1995లో వచ్చిన ఈ మూవీతో హీరోయిన్ ఊర్మిళకు ఫుల్ పాపులారిటీ వచ్చింది.ఒక్కసారిగా అమ్మడు రేంజ్ మారిపోవడంతో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన ఆమె వరుస అవకాశాలు అందుకుంది. ఇదిలా ఉంటే..తాజాగా, 'రంగీలా' సినిమా వచ్చి నేటితో 30 ఏళ్లు పూర్తి అయింది. ఈ విషయాన్ని తెలుపుతూ హీరోయిన్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. "రంగీలా కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. నవరసాల వేడుక. 30 ఏళ్ల క్రితం ఈ మూవీ మీ అందరినీ ఆకర్షించింది. నేటికి అది అదే శక్తితో మిమ్మల్ని ఆ మొదటి క్షణానికి తీసుకెళ్తుంది. నా జీవితంలొ భాగమై నన్ను ప్రేమతో అలింగనం చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కలలు కనే ధైర్యాన్ని ఇచ్చి, నన్ను ఒక ప్రత్యేక స్థానంలో నిలిపిన మీ మద్దతు నా జీవితంలో గొప్ప వరం లాంటిది" అని రాసుకొచ్చింది. అలాగే ఓ వీడియోను కూడా షేర్ చేసి అందరినీ మైమరపించింది. రంగీలారే ఐకానిక్ పాటను స్టెప్పులేస్తూ అభిమానులు మళ్లీ మాజిక్‌లోకి తీసుకెళ్లింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమె అందం, అభినయం గురించి పొగుడుతున్నారు.

# ఆసియా కప్‌లో కొత్త ప్లేయర్స్ వీళ్లే




ఆసియా కప్ 2025లో చాలామంది కొత్త ఆటగాళ్లు అరంగేట్రం చేయబోతున్నారు. ఈ యువ ఆటగాళ్లలో కొంతమంది ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో తమ తమ సత్తాను నిరూపించుకున్నారు. ఇప్పుడు ఆసియా కప్ వంటి పెద్ద వేదికపై తమ టాలెంట్‌ను చూపించడానికి సిద్ధంగా ఉన్నారు. అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న క్రికెట్ సంబరం మరికొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 9నుండి యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. ఇందులో భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఒమన్, హాంకాంగ్, యూఏఈ జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈసారి ఆసియా కప్‌లో మొదటిసారి ఆడుతున్న కొంతమంది కొత్త ఆటగాళ్లను చూడొచ్చు. ఈ ప్లేయర్స్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌లో తమదైన ముద్ర వేశారు. ఇప్పుడు ఈ పెద్ద వేదికపై కూడా తమ సత్తా చూపించేందుకు రెడీగా ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు తమ స్పిన్నర్లకు ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు ఈ జాబితాలో అల్లా గజన్‌ఫర్ అనే కొత్త పేరు చేరింది. కేవలం 18 సంవత్సరాల ఈ స్పిన్నర్ ఇప్పటివరకు తక్కువ అంతర్జాతీయ మ్యాచ్‌లే ఆడినప్పటికీ, దేశవాళీ, లీగ్ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చారు. 44 టీ20 మ్యాచ్‌లలో 55 వికెట్లు తీశారు. ముఖ్యంగా, అతని ఎకానమీ రేటు 7 కంటే తక్కువగా ఉండటం అతని స్పెషాలిటీ. ఆసియా కప్‌లో అతను ఏ బ్యాట్స్‌మెన్‌నైనా ఆశ్చర్యపరచగలడు. భారత జట్టు స్పిన్ దాడులలో వరుణ్ చక్రవర్తి కీలక పాత్ర పోషించగలడు. అతను ఇప్పటికే వరల్డ్ కప్‌లో ఆడినప్పటికీ, ఆసియా కప్‌లో ఆడటం ఇది మొదటిసారి. 18 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 33 వికెట్లు తీశాడు. అతని గూగ్లీ, వేరియేషన్స్ బ్యాట్స్‌మెన్‌లకు పెద్ద తలనొప్పిగా మారవచ్చు. గౌతమ్ గంభీర్ వ్యూహాలలో వరుణ్ చాలా కీలక పాత్ర పోషించగలడు. శ్రీలంక యువ బ్యాట్స్‌మెన్ కామిల్ మిషారాపై అందరి దృష్టి ఉంటుంది. జింబాబ్వేతో ఇటీవల జరిగిన టీ20 మ్యాచ్‌లో అతను 73 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. మిషారా ఫాస్ట్ బౌలర్లపై చాలా దూకుడుగా బ్యాటింగ్ చేస్తాడు. పవర్ ప్లేలో వేగంగా పరుగులు చేయగలడు. పాకిస్థాన్ యువ బ్యాట్స్‌మెన్ సయీం అయూబ్‌ను ప్రస్తుతం జట్టు భవిష్యత్తుగా భావిస్తున్నారు. లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్ అయిన ఈ ఆటగాడు 41 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో 136 స్ట్రైక్ రేట్‌తో అద్భుతంగా ఆడాడు. అతను ఆరంభం నుంచే బౌలర్లపై ఒత్తిడి తీసుకురాగలడు. అవసరమైతే పార్ట్–టైమ్ బౌలింగ్ కూడా చేస్తాడు. పాకిస్థాన్ జట్టుకు అతను ఒక ఎక్స్–ఫ్యాక్టర్ కావచ్చు. బంగ్లాదేశ్ లెగ్ స్పిన్నర్ రిషాద్ హుస్సేన్ మొదటిసారిగా ఆసియా కప్‌లో ఆడుతున్నాడు. అతను 42 టీ20 మ్యాచ్‌లలో 48 వికెట్లు తీశాడు. అంతేకాకుండా, లోయర్ ఆర్డర్‌లో అతను పెద్ద షాట్లు ఆడగలడు. అతని బౌలింగ్ ప్రత్యర్థులకు సవాలుగా మారవచ్చు, బ్యాటింగ్‌లో అతను ఫినిషర్ రోల్ పోషించగలడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com